RNI NO: TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com అనునిత్యం అక్షరసత్యం

సంపుటి: 03 సంచిక: 69 మంగళవారం 20 మే 2025 ఎడిటర్: సీతార్ల సురేష్ పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

# గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ధ్యేయం: సీఎం రేవంత్ రెడ్డి



**జనంవెలుగు, నాగర్ కర్నూలు:–** ఇందిర సౌర గిరి జల వికాసం పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంప్ సెట్లు ఉచితంగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 5. 7. 5 హెచ్‌పి పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్రాబాద్ మండలంలోని మాచారం లో ఈ మేరకు ఆయన ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. తెలంగాణలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములకు పోడు పట్టాలు మంజూరైన నేప థ్యంలో బీడు వారుతున్న పోడు భూములకు జలకళను తెచ్చేందుకే సర్కార్ ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల ఎకరాల పోడు భూముల్లో సాగుకు వంద శాతం సబ్సిడీతో సోలార్ పంప్ సెట్లను అందజేయనున్నారు. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా బలంగా చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా విద్యుత్ సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం వర్తించనుంది. గిరిజన రైతుకు 2 ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే, సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా గిరిజన రైతులతో నిర్వహించిన ముఖా ముఖిలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వ్యవ సాయం కోసం సౌర విద్యుత్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా అదనంగా వచ్చే సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మాలని ఆయన సూచించారు. గిరిజన రైతులు ఒకే పంట మీద ఆధారపడొద్దని, వివిధ రకాల పంటలను సాగు చేయాలన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సోలార్ పంపు సెట్ల ఏర్పాటులో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు పంపు సెట్లు ఇస్తామన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఇన్నాళ్లు విద్యుత్ కనెక్షన్లు తీసుకునేందుకు విద్యుత్ శాఖతో గిరిజన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఇకనుంచి ఎవరికీ ఇటువంటి ఇబ్బందులు ఉండవు అన్నారు.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

**జనంవెలుగు, హైదరాబాద్:–** రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే%ొ% తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ%ొ% దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం%ొ% రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా%ొ% అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా%ొ% ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు.ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందన్నారు.ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని%ొ% అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు.దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా%ొ% సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది.సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ%ొ% ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ%ొ%. సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు%ొ%!సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది%ొ!

# ఇరిగేషన్ కెనాల్ భూమి కబ్జా

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్.

**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని నిజాం సాగర్ కెనాల్ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల (అర్గుల్) సురేష్ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నాడు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిటు గ్రామ శివారులో గల విజేత అపార్ట్మెంట్ ప్రక్కన గల నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ నంబరు 82/2/1 గల భూమి మామిడి పల్లి నుండి మేన్ కాలువ ప్రారంభమై ఎంజె ఆసుపత్రి ప్రక్క నుండి పెర్కిటు మేను రోడు దాటుతూ విజేత అపార్ట్మెంట్ నుండి కొటార్మూర్ చెరువులో కలుస్తుందని ఆయన అన్నాడు. ఈ కెనాల్ (కాలువ) భూమిని ఆర్మూర్ మాజి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి బావగారైన(కొలిప్యాక)ఇట్టె డి శ్రీనివాస్ రెడ్డి, పెర్కిటు తీగల నర్సారెడ్డిలు డూప్లికేట్ సర్వే నెంబర్లను వేసి, ఇరిగేషన్ భూమిని కబ్జా చేసి ప్లాట్లను చేసి విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించాడు. కెనాల్ భూమిని కబ్జా చేయడమే కాకుండా అక్కడ అక్రమంగా నిర్మాణాలు కొన సాగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కలెక్టర్ ను ఆయన కోరాడు. అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు కబ్జా చేసిన వారి నుండి కాపాడి చట్టరీత్యా కబ్జా దారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు.

# పది పరీక్షల్లో మెరిసి – గుండె పోటుతో మృతి

## ఆదివాసి సంఘాల పరామర్శ, ఆర్థిక సహాయం




**జనంవెలుగు, డొంకేశ్వర్:–** డొంకేశ్వర్ మండలం నికాల్పూర్ గ్రామానికి చెందిన వి. శివ (16) అనే విద్యార్థి ఇటీవల పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. ఈ విషాదకర ఘటనపై ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రామచందర్, ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి, తెలుగు రాష్ట్రాల్లోని నిజామాబాద్ జిల్లాలోని ఆదివాసి నాయకపోడు కులస్తుల వాట్సప్ గ్రూపుల ద్వారా స్పందించి తోచినంత సహాయంగా ఫోన్‌పే, గూగుల్ పే లాంటి డిజిటల్ మార్గాలలో సేకరించారు. సేకరించిన రూ.30,400/ శివ తల్లి బీమాయికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గాండ్ల రామచందర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ లు మాట్లాడుతూ చిన్న వయస్సులో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థి మరణించడం బాధాకరమని ఆదివాసి బాంధవుల స్పందన ప్రశంసనీయమైందని, ఇటువంటి సంఘటనలప్పుడు మనమంతా ఒక్కటిగా ఉండాలని అన్నారు. ఈ లోలం గంగాధర్, దాత్రి అంజయ్య, మూడ అశోక్, కోంద్రు నవీన్, ఐలాపురం రాజు, నరేందర్, విట్టల్, దుప్పల శ్రీనివాస్, నరేష్, సాగర్, సదానంద్, నరసయ్య, నవీన్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.



ఫైల్ ఫొటో

# నేడు ప్రపంచ తేనెటీగ దినోత్సవం




**జనంవెలుగు:–** ప్రపంచ తేనెటీగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. జీవావరణవ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తుచేసుకోవడంకోసం తేనెటీగల తొలి అధ్యాపకుడిగా, తొలి గ్రంథ రచయితగా పేరొందిన అంథొన్ జంసా గుర్తుగా ఆయన జన్మదినమైన మే 20 రోజున ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లొవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. తేనెటీగలు పూవుల్లోఉన్న తీయని మకరందాన్ని గ్రహించి తేనేపట్టులో పొదుపు చేస్తుంది. మానవులు మార్కెట్ లో తేనెనుఅధిక ధరకు అమ్ముతారు. సురక్షిత ఆరోగ్యం కొరకుతేనెను వాడుతారు. తేనెటీగల సంరక్షణ, యాజమాన్యం అనే అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.క్షేత్ర పర్యటనలో భాగంగా తేనెటీగలను పెంచే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పొలంలో ప్రత్యక్షంగా చూపిస్తారు. తేనె తయారీ విధానం, తేనెలో ఉండే పోషక విలువలు వాటి ఆరోగ్య ప్రాధాన్యత, ప్యాకింగ్ మొదలైనవి నేర్పిస్తారు.